మండలి వెంకట కృష్ణారావుకు నివాళులర్పిస్తున్న మంత్రి అనిత, జస్టిస్ పీవీ జ్యోతిర్మయి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నన్నపనేని, రచయిత్రి ఓల్గా, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కేబీఎన్ కళాశాల ఏవో నారాయణరావు, హాజరైన సాహిత్యాభిమానులు

వరాల తెలుగు.. తరాల వెలుగు..

- కృష్ణాతీరాన రచయిత్రుల మహాసభల వైభవం
- భారీగా తరలివచ్చిన కవులు, సాహితీ అభిమానులు

విజయవాడ కె.బి.ఎన్. కళాశాల ప్రాంగణంలో.. 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు ఘనంగా ఆరంభమయ్యాయి. శని, ఆదివారాల్లో రెండు రోజులు జరిగే వేడుకల్లో.. దేశంలోని పలు రాష్ట్రాల్లో స్థిరపడిన తెలుగు రచయిత్రులు వెయ్యి మంది వరకు పాల్గొంటున్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంత్యుత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ మహాసభల్లో భాగంగా.. కె.బి.ఎన్. కళాశాలలోని యద్దనపూడి సులోచనారాణి సభాప్రాంగణంలో నాలుగు వేదికలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఉదయం నుంచి అన్ని వేదికలపైనా.. సాహిత్య సదస్సులు, చర్చాగోష్ఠులు, కవి సమ్మేళనాలు జరిగాయి. ఈ రెండు రోజుల వేడుకల్లో.. మొత్తం 600 మంది రచయిత్రులు వేదికపై పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. ప్రాంగణంలో ఎటు చూసినా.. తెలుగు రచనలు, కవితలు, సాహిత్యంతో రచయిత్రుల సందడే కనిపించింది.

పిల్లల్లో సాహిత్యాభిలాష పెంచాలి...

చిన్ననాటి నుంచే పిల్లల్లో సాహిత్య, సృజనాత్మకతను పెంచేందుకు కృషి చేయాలని నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ పేర్కొన్నారు. మహాసభల్లో భాగంగా.. నిర్వహించిన సాహితీ సంస్థల ప్రతినిధుల సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మహిళలపై జరిగే అత్యాచారాలు, హత్యలు.. ఎన్‌కౌంటర్‌లతో ఆగడంలేదన్నారు. మగబిడ్డ పుట్టిన నాటి నుంచే సాహిత్యం, సృజనాత్మకతను వారికి దరి చేరిస్తే.. అన్ని విషయాలపై అవగాహన పెరిగి.. హింసకు దూరంగా ఉంటారని సూచించారు. రచయిత్రి కరెడ్ల సుశీల రచయిత్రుల మహాసభల్లో మొదటి రోజు.. కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సభా వేదికపై.. మహిళాభ్యుదయం-కవిత, బాలసాహిత్యం, మహిళాభ్యుదయ సాహిత్యం-కథ, నవల, మహిళాభ్యుదయ సాహిత్యం-వివిధ ప్రక్రియలు, సాహితీ సంస్థల ప్రతినిధుల.. సదస్సులు జరిగాయి.

తొలిరోజు 5 సదస్సులు..

✪ బండారు అచ్చమాంబ ప్రధాన సభావేదికపై.. శని వారం సాయంత్రం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసభలో.. మంత్రి వంగలపూడి అనిత, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీవీ జ్యోతిర్మయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా ఎమ్మెల్యే, మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ వ్యవహరించారు. సభాధ్యక్షత వహించారు. మండపాక అరుణకుమారి, పాతూరి అన్నపూర్ణ సహా పలు ప్రాంతాల నుంచి వచ్చిన రచయిత్రులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

✪ కళాప్రపూర్ణ తెన్నేటి హేమలత, ఇల్లిందల సరస్వతీదేవి సభావేదికలపై ఉదయం నుంచి వరుసగా కవి సమ్మేళనాలు నిర్వహించారు. విజయవాడ, తిరుపతి, విశాఖ, హైదరాబాద్, ఒంగోలు, మంగళగిరి, గుంటూరు, నెల్లూరు, మచిలీపట్నం, తాడేపల్లిగూడెం, ఏలూరు, సాలూరు, విజయనగరం సహా పలు ప్రాంతాల నుంచి వచ్చిన రచయిత్రులు పాల్గొని.. తమ కవితలు, సాహిత్యాన్ని చదివి వినిపించారు.

– ఈనాడు, అమరావతి
– విద్యాధరపురం, వన్‌టౌన్, చిట్టినగర్, భవానీపురం, న్యూస్‌టుడే

మహిళాభ్యుదయ సాహిత్యం-వివిధ ప్రక్రియలు సదస్సులో మాట్లాడుతున్న చాగంటి కృష్ణకుమారి, వేదికపై రచయిత్రులు

మహిళాభ్యుదయ సాహిత్యం-కథ, నవల సదస్సులో మాట్లాడుతున్న డా.ఆలూరి విజయలక్ష్మి, వేదికపై రచయిత్రులు

అక్షర రూపం.. ఆకర్షణీయం..

సాధారణంగా పుస్తకాల రూపంలో ఉండే ఆధ్యాత్మిక, సుమతి, వేమన శతకాలను తాళపత్రాల రూపంలో అచ్చు వేసి.. మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. వాటిని చదివినప్పుడు తాళపత్రాలు తిరగేస్తూ... చదువుతున్న అనుభూతి కలుగుతుంది. నగరంలోని కేబీఎన్ కళాశాలలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక కేంద్రాల్లో వాటిని విక్రయానికి ఉంచారు. - ఈనాడు, అమరావతి

పల్లె ముందుకు.. పట్టణం వెనక్కు..

- పురాల్లో వలసలు, ఫోన్‌నంబర్లు పని చేయకనే..
- మూడు రోజుల్లో ముగియనున్న సర్ ప్రక్రియ

సర్ డిజిటైజేషన్ ప్రక్రియ మరో మూడు రోజుల్లో ముగియనుంది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ, నగర ప్రాంతాల్లో డిజిటైజేషన్ వెనుకంజలోనే ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లాలో మచిలీపట్నం, పెనమలూరు డిజిటైజేషన్‌లో వెనుకంజలో ఉన్నాయి. ప్రక్రియ తుది దశకు చేరుకోవటంతో అధికారులు, సిబ్బంది వేగం పెంచారు. ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతూనే... క్షేత్రంలో పర్యటిస్తున్నారు.

తాడిగడపలో ఎన్యుమరేషన్ పత్రాలు పంచుతున్న అంగన్‌వాడీ సిబ్బంది

కృష్ణా జిల్లా ముందంజ..

✷ కృష్ణా జిల్లాలో 15,43,242 ఓటర్లు ఉంటే శనివారానికి 13,71,426 మంది ఫారాలు డిజిటైజేషన్ చేశారు. 88.87 శాతం ప్రక్రియ పూర్తయింది. ✷ ఎన్టీఆర్‌లో 17,13,445 మంది ఓటర్లు ఉంటే 14,07,640 మందివి డిజిటైజేషన్ చేయగా 82.15 శాతం పూర్తయింది.

✷ కృష్ణాలో అత్యల్పంగా పెనమలూరులో కేవలం 82.75 శాతమే డిజిటైజేషన్ చేశారు. ✷ గన్నవరంలో 87.39 శాతం మచిలీపట్నంలో 86.61 శాతం పూర్తి చేశారు.

ఆరింటా.. వెనకంటా..

✷ విజయవాడ నగరంలోని ఏ నియోజకవర్గంలోనూ ఇప్పటికీ 85 శాతం డిజిటైజేషన్ కూడా పూర్తవలేదు. అత్యల్పంగా సెంట్రల్‌లో 82.28 శాతం కాగా వెస్ట్‌లో 83.68 శాతం, ఈస్ట్‌లో 84.07 శాతం డిజిటైజేషన్ చేశారు

కొన్ని ఫారాలు చేరనేలేదు..

✷ తాత్కాలికంగా వలసలు వెళ్లిన వారు అందుబాటులో లేకపోవటం, ఫోన్ నంబర్లు తెలియక.. తెలిసిన వారికి ఫోన్ చేసినా వారు చెప్పకపోవడంతో చాలా ఫారాలు సదరు ఓటర్లకు చేరలేదు.

కారణాలు చాలానే...

✷ **విజయవాడ నగరంలో:** ఇప్పటికీ 31,654 మందికి ఫారాలు ఇవ్వలేదు. వీరిలో 15,359 మంది చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. మిగిలినవారు వలసలు వెళ్లటం, వివాహాలు కావటం, ఇల్లు మారిన వారి ఫోన్లు పని చేయకపోవటం వంటి కారణాలతో ఆచూకీ దొరకలేదు.

✷ నగరంలో ఎక్కువ మంది ఓటర్లు గేటెడ్ కమ్యూనిటీల్లో, అపార్ట్‌మెంట్లలో ఉండటం.. అక్కడికి వెళ్లడానికి అనుమతులు తీసుకోవటం బీఎల్వోలకు పెద్ద సమస్యగా మారింది.

✷ **అందుబాటులో లేక:** విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వచ్చి కొన్నాళ్లు ఉండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారే ఎక్కువ. దీంతో బీఎల్వోలు గత చిరునామాకు వెళుతున్నా అక్కడ చాలామంది అందుబాటులో ఉండటం లేదు.

నియోజకవర్గం	డిజిటైజేషన్	శాతం
తిరువూరు	1,91,776	91.89
పైలవరం (ఎన్టీఆర్ జిల్లాలో...)	2,49,684	87.56
నందిగామ	1,83,367	88.38
జగ్గయ్యపేట	1,83,272	88.30
విజయవాడ వెస్ట్	2,15,050	83.68
విజయవాడ సెంట్రల్	2,28,591	82.28
విజయవాడ ఈస్ట్	2,26,775	84.07

పెళ్లి చేసుకోవడంతో..

✷ చాలామంది పెళ్లిళ్లు చేసుకుని వెళ్లిపోయిన వాళ్లు ఇక్కడ పుట్టింట్లో ఓటు అవసరం లేకపోవటంతో వారు ఫారాలు అవసరం లేదని చెప్పేస్తున్నారు.

పెనమలూరు: ఈ నియోజకవర్గంలో విద్యాసంస్థలు ఎక్కువగా కావటంతో అక్కడకు చదువుల కోసం వచ్చి కొన్నేళ్లు ఉండి వెళ్లిపోయే వారు ఎక్కువ. దీంతో సిబ్బందికి ఓటర్లు దొరకటం కష్టమవుతోంది. తాడిగడప పురపాలికలో బీఎల్వోలు అందుబాటులో లేక.. అంగన్వాడీ కార్యకర్తలకు కూడా బీఎల్వో విధులు అప్పగించారు.

- ఈనాడు, అమరావతి

ఫ్లయింగ్ బోర్డర్స్ కన్సెల్టెన్సీ మోసాలపై దృష్టి ..6లో
28న ఢిల్లీలో తెలుగు వెలుగు సంబరాలు ..6లో

వియత్నాంలో బోటు ప్రమాదం.. విజయవాడవాసి సురక్షితం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వియత్నాంలోని పూక్వాక్ ద్వీపాన్ని చూసేందుకు తోటి డిస్ట్రిబ్యూటర్లతో కలిసి వెళ్లిన విజయవాడ వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన మహిపాల్ సురక్షితంగా ప్రమాదం నుంచి శనివారం బయటపడ్డారు. వన్‌టౌన్ హిందూ హైస్కూల్ సమీపంలో నివాసముంటున్న మహిపాల్ ఓ వ్యాపార సంస్థకు డిస్ట్రిబ్యూటర్. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి సదరు కంపెనీ డిస్ట్రిబ్యూటర్లతో కలిసి వియత్నాం వెళ్లిన వారిలో మహిపాల్ ఉన్నారు. నాలుగు బోట్లలో ఒక బోటుకు మాత్రమే ప్రమాదం జరిగింది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మహిపాల్ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సాయంత్రానికి ప్రమాదం జరిగిన బోటులో లేకపోవడంతో మహిపాల్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన విషయం స్పష్టమైంది. దీంతో అతడి స్నేహితులు, కుటుంబ సభ్యులకు ఊరట లభించినట్లు సమాచారం.

కృష్ణమ్మ చెంతకు గోదారమ్మ

కొండపల్లి శాంతినగర్ చేరుకున్న పట్టిసీమ నీరు

కొండపల్లి, న్యూస్‌టుడే: పవిత్ర గోదారమ్మ పరవళ్లు తొక్కుతూ కొండపల్లి శాంతినగర్‌కు శనివారం సాయంత్రం చేరుకొంది. పోలవరం కుడి కాలువ వద్ద బోర్లను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇటీవల ప్రారంభించి ఆ నీటిని పట్టిసీమకు విడుదల చేశారు. 183 కి.మీ ప్రయాణించిన గోదారమ్మ శనివారం రాత్రికి ఎన్టీటీపీఎస్ వేడినీళ్ల కాలువలో కలిసి ఆదివారం తెల్లవారుజామున పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మ చెంతకు చేరింది. ప్రస్తుతం ఎగువ నుంచి కృష్ణాకు నీరు సరిపడా రాకపోవడంతో గోదావరి నీటిని విడుదల చేశారు. దీని ద్వారా 13 లక్షల ఎకరాల ఆయకట్టులో సాగుకు ఉపయుక్తంగా ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదారమ్మకు పలు చోట్ల స్థానిక రైతులు, తెదేపా నాయకులు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు..

దయచేసి వినండి.. రాయనపాడుకు రారండి..

అమృత్‌భారత్ పథకం కింద రూ.35 కోట్లతో ఆధునికీకరణ ✷ అధునాతన రైల్వేస్టేషన్ 17న లాంఛనంగా ప్రారంభం

విజయవాడ రైల్వేస్టేషన్‌పై రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ స్టేషన్‌గా నగర శివార్లలో అభివృద్ధి చేసిన రాయనపాడు.. ఆధునికీకరణ పనులు పూర్తయ్యాయి. రూ. 35 కోట్లతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధి చేసిన రాయనపాడు రైల్వేస్టేషన్‌ను ఈనెల 17న లాంఛనంగా ఆరంభించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌ల ఆధునికీకరణ, ప్రయాణికులకు విశ్రాంతి గదులు, టాయ్‌లెట్స్, సరికొత్తగా టికెట్ కౌంటర్లు, ఆర్వో తాగునీటి సౌకర్యం, స్టేషన్ మాస్టర్ సహా సిబ్బందికి గదులు, రైల్వే స్టేషన్ ప్రవేశ ద్వారం ఆర్కిటెక్చర్‌తోపాటు.. మొత్తం ప్రాంగణం పచ్చదనంతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ ప్రాంతం ప్రత్యేకతను తెలియజేసేలా.. కొండపల్లి బొమ్మల పెయింటింగ్స్‌ను ముఖద్వారం, గోడలపై వేయించారు. స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మించారు.

ఆధునిక హంగులతో కళకళలాడుతూ..

✪ రాయనపాడు స్టేషన్ మీదుగా ప్రస్తుతం 12 రైళ్లు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని రైళ్లను రాయనపాడు కేంద్రంగా నడపనున్నారు. ✪ రూ.5.77 కోట్లతో ఆధునిక మాడ్యులర్ టాయిలెట్లు, ఏసీ ప్రీపెయిడ్ వెయిటింగ్ హాల్ నిర్మాణం చేపట్టారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా మరుగుదొడ్లను నిర్మించారు. ✪ రూ.13.33 కోట్లతో ప్లాట్‌ఫామ్‌లను ఆధునికీకరించారు. రూ.6.38 కోట్లతో ప్లాట్‌ఫామ్-01 పై 340 మీటర్ల పొడవైన కొత్త షెల్టర్ నిర్మాణం చేపట్టారు. దివ్యాంగులకు అనువుగా ఉండేలా.. టాక్టైల్ పాత్ ఏర్పాటు చేశారు. ✪ రూ.5.70 కోట్లతో ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, రెండు లిఫ్ట్‌లతో నిర్మాణం చేశారు. ప్లాట్‌ఫామ్-01, 03లో ఈ రెండు లిఫ్ట్‌లు అందుబాటులో ఉంటాయి. ✪ ప్రయాణికుల భద్రత కోసం.. ప్రవేశద్వారం నుంచి 483 మీటర్ల ప్రహరీని స్టేషన్ చుట్టూ నిర్మించారు. ✪ పార్కింగ్ స్థలం కూడా విశాలంగా ఉండేలా.. 651 చదరపు మీటర్లలో ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం 12 రైళ్లు

ప్రయాణికులకు భద్రత.. ఆధునిక సౌకర్యాలు: కేశినేని శివనాథ్, ఎంపీ

ప్రయాణికుల సౌకర్యాలు, భద్రత, ఆధునిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చాం. మౌలిక సౌకర్యాలతోపాటు అత్యాధునిక హైటెక్ హంగులతో రాయనపాడును తీర్చిదిద్దాం. విజయవాడ రైల్వే స్టేషన్‌పై ఒత్తిడిని తగ్గించేలా.. రాయనపాడు నుంచి పూర్తిస్థాయిలో రోజూ కొన్ని రైళ్లు తిరిగేలా చొరవ తీసుకుంటాం. పాదచారుల మార్గాలు, ల్యాండ్ స్కేపింగ్, లేన్ మార్కింగ్, వీధిదీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశాం. - ఈనాడు, అమరావతి

గుట్టుగా దాచేసి.. గట్టిగా దోచేసి..

- తోటలు, సాగు చేయని భూముల పాస్ పుస్తకాలతో మాయ
- నల్లబజారులో యూరియా విక్రయిస్తున్న వ్యాపారులు

యూరియా అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా.. ఆ ఎరువు మాటున దోచుకునేందుకు వ్యాపారులు కొత్త దారులు వెతుకుతున్నారు. సాగులో లేని, తోటల భూముల పాస్ పుస్తకాలతో వ్యాపారులు మాయ చేసి యూరియా దారి మళ్లిస్తున్నారు. నల్లబజారులో ఒక్కో బస్తా రూ. 350 వరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

✪ ఉమ్మడి జిల్లాలో 2.08 లక్షల హెక్టార్లలో వరి, 34,057 హెక్టార్లలో పత్తి, దాదాపు 30 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. వరి, మిర్చికి యూరియా వినియోగం ఎక్కువ. ప్రభుత్వ లెక్కల ప్రకారం పాస్ పుస్తకం ఉండి.. ఈ-క్రాప్ చేయించిన రైతులకు ఎకరానికి 2 బస్తాలు ఇస్తున్నారు. దాంతో వ్యాపారులు యూరియా అవసరం లేని రైతులను గుర్తిస్తున్నారు. - ఈనాడు, అమరావతి

ఎకరానికి 2 బస్తాలు

✪ తిరువూరు, నందిగామ, వత్సవాయి, పెనుగంచిప్రోలు, బాపులపాడు, గన్నవరం మండలాల్లో దందా ఎక్కువగా ఉంది. మెట్ట పంటలతో పాటు జామాయిల్, సుబాబుల్, మామిడి, ఆయిల్‌పాం, కోకో వంటి పంటలకు యూరియా అవసరం ఉండదు. ఇళ్ల స్థలాలుగా మార్చిన నాన్ లేఅవుట్లు ఇంకా సాగు భూములుగా ఉంటాయి. అటువంటి వారి నుంచి వ్యాపారులు పాస్ పుస్తకాలు తీసుకుంటున్నారు. ✪ ఆధార్ ద్వారా ఓటీపీ తీసుకొని ఎకరానికి 2 బస్తాల యూరియా వారికి ఇచ్చినట్లు నమోదు చేస్తున్నారు. నిల్వలను దారి మళ్లిస్తున్నారు.

✪ పెనుగంచిప్రోలులో ఓ వ్యాపారి జామాయిల్ సాగు చేస్తున్న రైతుల నుంచి పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు సేకరించి ఆన్‌లైన్‌లో వారికి మొత్తం 250 ఎకరాలకు యూరియా ఇచ్చినట్లు నమోదు చేసి 500 బస్తాలు దారి మళ్లించారు. ✪ గన్నవరం పరిధిలో పామాయిల్, మెట్ట పంటల సాగు రైతుల నుంచి ఆధార్, పాస్ పుస్తకాలు సేకరించి 200 ఎకరాలకు యూరియా సరఫరా చేసినట్లు చూపించి 400 బస్తాలు పక్కదారి పట్టించారు. ఈ పరిస్థితి ఉమ్మడి జిల్లాలో దాదాపు 80 శాతం ప్రాంతాల్లో కనిపిస్తోంది.

అవసరానికి మించి కొనేస్తున్నారు..

✪ బస్తా సాధారణ ధర రూ.266. దారి మళ్లించిన ఎరువును రూ.340 నుంచి రూ.350 వరకు అమ్ముతున్నారు. ఎక్కువ సాగు చేసిన రైతులు.. భవిష్యత్తులో కొరత వస్తుందని భయపడి తప్పక కొంటున్నారు.

LATEST NOTIFICATIONS
IBPS-XVI
PROBATIONARY OFFICERS 6715 VACANCIES Last Date: 21-7-2026
SPECIALIST OFFICERS 745 VACANCIES Last Date: 21-7-2026
EXAMS: PRELIMS in AUG-2026, MAINS in OCT,NOV-2026
Batches on 17-7-2026 (10 am - 1 pm)
Sreedhar's CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

Exclusive SSC (Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES and All other Competitive Exams
Batches on 16-7-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

WANTED
MBA FINANCE/DCE-Civil NONTECHNICAL SUPERVISORS having experience in earth work and Machinery incharges to work in Quarry works, Krishna District.
RVR Minerals
4th Floor, 2-1-59,Bhanugudi Junction Kakinada-3, 9494959595
rvrmineralskkd@gmail.com

WANTED
Lecturers in ★ Sanskrit ★ Computers and Office Clerks, Floor Incharges.
Walk in Demo and Interview on 15-07-26 (Wednesday) at 10 AM
TRIVENI COLLEGES
NSM School Road, PATAMATA - VIJAYAWADA
✆ 88978 43456, 93460 36644

WANTED
✪ RESIDENT DOCTORS (with ICCU Expe.)
✪ Manager Admin - Hospital Experienced Manager
✪ Insurance Co-ordinators with Hospital Expe.
✪ Front Office Receiptionist with Hospital Expe.
✪ Nursing Staff, Anaesthesia Technician - (ICCU / Cath Lab / CTOT / CT-ICU) ✪ Physiotherapist
✪ Pharmacist - Pharmacy Aides - Lab Technician - MSc Biochemist ✪ Echo Technician & Cardiac Technician & X-ray Technician ✪ Dietitian
✪ House Keeping Supervisor ✪ Security Staff (Male or Female) ✪ Aayas & Office boys & CSSD Operators.
Attend Interview with Original Certificates from 13th & 14th July at 10 am onwards.
PURNA HEART INSTITUTE
Suryaraopet, Vijayawada-520 002
Ph. 0866-2439964, 2433036

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank ...the name you can BANK upon!
ఎస్ఎంఎంబి, చెన్నై, 4వ అంతస్తు, పీఎన్‌జి టవర్, నం.46-49, రోయపేట హైరోడ్, చెన్నై - 14, మెయిల్: zs8341@pnb.bank.in, ఫోన్: 044-28112261-90.

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(6) & 9(1) కింద స్థిరాస్తుల విక్రయం కొరకు సాధారణ ప్రజలకు ఇ-వేలం విక్రయ ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్‌నేషనల్ బ్యాంకు యొక్క అథీకృత అధికారి, SARFAESI చట్టం, 2002లోని సెక్షను 13(2) కింద ఒక డిమాండు నోటీసును 06.06.2022న దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ తనఖారుణగ్రస్తులకు జారీ చేసారు మరియు రుణాలను నిరవధికంగా ఎగవేస్తున్నందున, చట్టంలోని సెక్షను 13(4) కింద దిగువ తెలిపిన ఆస్తులను 12.08.2022న లాంఛనప్రాయంగానూ & 07.12.2022న భౌతికంగానూ స్వాధీనం చేసుకొన్నారు.

ఇపుడు సాధారణప్రజలకు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియచేయునదేమనగా, దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడినవి/ ఛార్జి చేయబడినవి మరియు పంజాబ్‌నేషనల్ బ్యాంకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు 30.06.2026 నాటికి గల బకాయా రూ.73,16,13,226.91 (రూపాయలు డెబ్బై మూడు కోట్ల పదహారు లక్షల పదమూడు వేల రెండు వందల ఇరవై ఆరు మరియు తొంభైఒక్క పైసలు మాత్రమే)లను చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పూర్తిగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)/ గ్యారంటర్‌లనుంచి రాబట్టుకొనేందుకుగానూ కింది పట్టికలో తెలిపిన తేదీన "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును.

రుణగ్రహీత/ గ్యారంటర్/ డైరెక్టర్లు 1) మెసర్స్ రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్.
ఎ) ఆర్ఎస్ నం.63/13, 63/14, 63/15, 63/16, డి.నం.5-110, నేషనల్ హైవే, నం.5, ప్రసాదంపాడు (గ్రామం), విజయవాడ-521108 మరియు బి) ఇ.నెం. 40-15-8/2, నందమూరివారి వీధి, బృందావన్ కాలని, విజయవాడ-520010.
2) మాగంటి సుబ్రమణ్యం (మరణించారు) వారి చట్టబద్ధవారసులు మాగంటి శారదాదేవి మరియు ఇతరులు
3) మాగంటి చంద్రమౌళి
4) మాగంటి వేణుగోపాల్
5) మాగంటి వెంకట శ్రీనివాస్
6) మాగంటి మధుసూదనశర్మ,
2 నుంచి 6 వరకు గల వారి చిరునామా: ఇ.నెం.40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్‌కాలని, విజయవాడ-520010.

తాకట్టు పెట్టబడిన ఆస్తి వివరం
క్రిష్ణాజిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయతి ప్రాంతం, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్.నం.63/13, 63/14, 63/15, 63/16లోని మొత్తం విస్తీర్ణం 7381 చ.గజాలలో 7381 చ.గజాల స్థలం, రోడ్ వెడల్పు 659.05 చ.గజాలు పోగా మిగిలిన ప్లాటు ఏరియా 6721.95 చ.గజాలలోని ఆర్ఎస్ భవనం గల స్థలం యావత్తూ. శ్రీ మాగంటి సుబ్రమణ్యం తండ్రి స్వర్గీయ మాగంటి వెంకటేశ్వర్లు పేరిట గలదీ. హద్దులు: తూర్పు: సీడ్స్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆస్తి. దక్షిణం: జాతీయ రహదారి. పడమర: 15.00 అడుగుల వెడల్పు పంచాయతి రోడ్డు. ఉత్తరం: బండ్ రైవాస్‌కాలువ.
హామీగల గల ఆస్తి అక్షాంశం మరియు రేఖాంశం: 16.522641ఎన్, 80.689058ఇ (సుమారు)

రిజర్వు ధర రూ: 52,50,00,000/- ధరావతు: రూ.5,25,00,000/-
బ్యాంకుకు తెలిసినంతవరకు పై ఆస్తులపై ఏ ఎంకంబ్రెన్సులు లేవు.

ధరావతు డిపాజిట్ చేయు ఆఖరి తేది:	29.07.2026 సా.5.00గం.వరకు.	
అధీకృత అధికారి ముందస్తు అనుమతితో ఆస్తుల తనిఖీ:	18.07.2026	
ఇ-వేలం తేది మరియు సమయం:	30.07.2026	ఉ.11.00 గం - సా. 4.00 వరకు.
బిడ్ హెచ్చింపు (బిడ్ విలువలో కనీస హెచ్చింపు): రూ.5,00,000/-		
సంప్రదించబడవల్సిన వ్యక్తి: జి.జయాకర్ రావు (ఛీఫ్ మేనేజర్) 9866270552.		

SARFAESI చట్టం 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) కింద చట్టబద్ధ విక్రయ ప్రకటన
నియమ నిబంధనలు: సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో సూచించబడిన నియమ నిబంధనలు మరియు దిగువ అదనపు నిబంధనలకు లోబడి విక్రయం ఉంటుంది. (1) "ఏది ఎక్కడ ఎలాగో అది అక్కడ అలాగే" ప్రాతిపదిక ఆస్తులు విక్రయించబడును. (2) ఇక్కడ తెలిపిన షెడ్యూలులోని హామీగా ఉంచబడిన ఆస్తులు, అధీకృత అధికారి వద్ద గల సమాచారం మేరకు తెలుపబడినవి కానీ, ఈ ప్రకటనలోని ఏవైనా తప్పులు, ప్రకటనలో పొరపాట్లకు లేదా వదిలివేయబడుటకు అధీకృత అధికారి బాధ్యత వహించరు. (3) వెబ్‌సైట్ https://www.baanknet.com వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా, దిగువ సంతకందారుచే 30.07.2026న ఉ.11.00గం నుంచి సా.4.00గం వరకు విక్రయం జరుపబడును. (4) విక్రయం యొక్క మరింత వివరమైన నియమనిబంధనలకు దయచేసి https://www.baanknet.com & www.pnbindia.in ను చూడండి.
తేది: 10.07.2026 స్థలం: చెన్నై
అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్ఎంఎంబి, చెన్నై (సెక్యూర్డ్‌క్రెడిటార్)

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
ట్రడిషనల్ & లైఫ్ స్టైల్
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన & అమ్మకం
సమ్మర్ వెడ్డింగ్ ప్రత్యేకం
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
16 నుండి 21 జూలై
Time: 11am to 9pm
శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక
బందరు రోడ్డు, విజయవాడ
భారతదేశం నలుమూలల నుంచి 150+ నేత్రపై పట్టీలో & బెస్ట్ క్వాలిటీలో మీరు
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ చీర | ఎథ్నిక్ చీర | కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ బెడ్‌షీట్స్
UP TO 50% DISCOUNT
M: 9412258826 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

Chalapathi University
A.R. Nagar, Mothadaka, Guntur, AP – 522016 | Call: 81791 69599
FACULTY RECRUITMENT 2026–27
Chalapathi University invites applications from qualified, and research-oriented academicians for Teaching Faculty positions in